సాక్షి 24/7 తూర్పుగోదావరి
గురువారం 27-12-2018
EAST GODAVARI
గరిష్టం 29.0°/ కనిష్టం 22.0°

# నేటి నుంచి జేఎన్‌టీయూకేలో టెక్నో ఫెయిర్

- విశ్వవిద్యాలయంగా ఏర్పడి పదేళ్లు
- రెండు రోజులపాటు కార్యక్రమాలు

**బాలాజీచెరువు (కాకినాడ సిటీ):** జేఎన్‌టీయుకే పదేళ్లు పూర్తి చేసుకుందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో జేఎన్‌టీయూకే డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ (డీఐసీ), కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్ఆర్‌డీ)ల సంయుక్త ఆధ్వర్యంలో టెక్నో ఫెయిర్ నిర్వహిస్తున్నట్టు సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం ఉదయం నుంచి ప్రారంభమయ్యే ఈ టెక్నో ఫెయిర్‌లో జేఎన్‌టీయుకే, అనుబంధ కళాశాలల ఇంజినీరింగ్ విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణలు, స్టార్టప్ ప్రోగ్రామ్‌లు, ప్రాజెక్టులను ప్రదర్శిస్తారన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా టెక్నో ఫెయిర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని, విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను సందర్శించి విద్యార్థులకు విలువైన సూచనలు ఇస్తారన్నారు. జిల్లాలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ టెక్నో ఫెయిర్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు సూచించినట్టు రిజిస్ట్రార్ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే టెక్నో ఫెయిర్‌కు ప్రతి ఒక్కరూ హాజరుకావచ్చునని, విద్యార్థులు తమ ఆవిష్కరణలు, నూతన సాంకేతిక ప్రక్రియలకు ఇదొక సదవకాశమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం

## అసోసియేట్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్‌కు పీహెచ్‌డీ ప్రదానం


రవీంద్రనాథ్

**బాలాజీచెరువు:** పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు జె.రవీంద్రనాథ్ రూపొందించిన సిద్ధాంత వ్యాసం 'డిజైన్ ఆఫ్ ఎరేయ్ ఎంటెన్నాస్ ఫర్ ద జెనరేషన్ ఆఫ్ షేప్డ్ బీమ్స్' జేఎన్‌టీయూకే అధికారుల ఆమోద ముద్ర పొందింది. రవీంద్రనాథ్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ ) అవార్డు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లభించింది. జె.రవీంద్రనాథ్ గుంటూరులోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్ అండ్ డీ డైరెక్టర్ అండ్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎ.సుధాకర్, విజయవాడలోని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్‌సీ) సభ్యులు, ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.పద్మరాజు పర్యవేక్షణలో తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ప్రస్తుతం జె.రవీంద్రనాథ్ గుంటూరులోని ఆర్‌వీఆర్ అండ్ జేసీకాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.